
దేవరకద్రలో మహాగౌరి దేవి అలంకరణలో..


వెన్నచేడ్ దుర్గా మాత మండపంలో హోమం నిర్వహిస్తున్న గ్రామస్తులు


దేవరకద్రలో దుర్గాదేవిగా..

మహిషాసుర మర్దినిగా అమ్మవారు

- మండలపాల్లో కుంకుమార్చన, హోమం
- ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

సాక్షి, నెట్‌వర్క్: దేవీశరన్నవరాత్రుల ఉత్సవాలను పాలమూరు పట్టణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బ్రాహ్మణవాడిలోని శ్రీవాసవికన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారిని మహిషాసుర మర్దిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. కుంకుమార్చన, పల్లకీసేవ నిర్వహించారు.

- మర్లు, పద్మావతి కాలనీలో అమ్మవారికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.
- నవాబుపేట, పర్వతాపూర్ మైసమ్మ దేవాలయంలో మహాచండీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.
- గండేడ్, వెన్నచేడ్‌లో దుర్గాదేవి రూపంలో అమ్మవారు పూజలందుకున్నారు.
- జడ్చర్ల పట్టణంలో మార్వాడి మహిళామంచ్ ఆధ్వర్యంలో అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించారు. దేవునిగుట్టతండా అష్టలక్ష్మి ఆలయంలో చండీహోమం నిర్వహించారు.
- చిన్నచింతకుంట దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది.
- దేవరకద్రలో మహాగౌరి దేవి రూపంలో, లక్ష్మీపల్లిలో దుర్గాదేవిగా అలంకరించి పూజలు చేశారు.


మహబూబ్‌నగర్ చండీహోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

నాగారం, చిన్నరాజమూర్, వెంకటాయపల్లి, గద్దెగూడెం, కొకుంట్లలో పూజలు నిర్వహించారు.
- కోయిల్‌కొండ, శేరి వెంకటాపూర్‌లో దుర్గా మాతకు పూజలు చేశారు.


కోయిల్‌కొండ శేరివెంకటాపూర్‌లో దుర్గామాతకు ప్రత్యేకపూజలు →


జడ్చర్ల శ్రీగిరిక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు


జడ్చర్ల రాంమందిరంలో మార్వాడి మహిళల నృత్యాలు

సద్దుల బతుకమ్మ సంబరాలు

- ఆడిపాడిన యువతులు, మహిళలు
- ఘనంగా ముగిసిన బతుకమ్మ వేడుకలు

సాక్షి, నెట్‌వర్క్: దసరా ఉత్సవాలను పురస్కరించుకొని తొమ్మిదిరోజుల పాటు బతుకమ్మ సంబరాలు గురువారం సద్దుల బతుకమ్మతో ముగిశాయి. జడ్చర్లలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి హాజరై మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని రాంమందిర్ కాలనీ, గోల్డెన్‌యూత్ గల్లీ ఆధ్వర్యంలో 11రకాల బతుకమ్మలను తయారు చేశారు. నల్లకుంట మినీట్యాంక్‌బండ్ వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేశారు. నవాబ్‌పేటలో ప్రభుత్వ అధికారులు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

- మిడ్జిల్, హన్వాడలో మండల పరిషత్, మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు.


మిడ్జిల్‌లో బతుకమ్మ సంబరాలు

దేవరకద్ర, లక్ష్మీపల్లిలో వేడుకలు నిర్వహించారు.
- జానంపేటలో ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి కవిత బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.
- దేవరకద్రలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, కవిత దంపతులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలతో పాటు ఎమ్మెల్యే దంపతులు బొడ్డెమ్మలు వేశారు.


లక్ష్మీపల్లిలో బతుకమ్మలతో మహిళల ఊరేగింపు


బతుకమ్మను ఎత్తుకున్న ఎంపీడీఓ యశోద


దేవరకద్రలో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి దంపతులు


జడ్చర్లలో 11రకాల బతుకమ్మలతో మహిళలు


జానంపేటలో బతుకమ్మను ఎత్తుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి కవిత


వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో బతుకమ్మలతో మహిళలు

డీఆర్‌సీసీ కార్మికులకు చీరల పంపిణీ



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక కోయిల్ కొండ ఎక్స్ రోడ్డులోని డంపింగ్ యార్డులో డీఆర్‌సీసీ కార్మికులకు గురువారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి దసరా కానుకగా చీరలు పంపిణీ చేశారు.

మిత్రుడికి వైద్యం కోసం ఆర్థికసాయం



మిడ్జిల్: మండలంలోని వాడ్యాల్ గ్రామానికి చెందిన కోట్ల రాఘవేందర్ కిడ్నీ వ్యాధి సమస్యతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు 2002 పదో తరగతి బ్యాచ్ వారు, గురువారం మిత్రునికి ఇంటికి వెళ్లి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో లింగం, నిస్సార్, శ్రీను, హరిబాబు, యాదయ్య, శివ ఉన్నారు.

ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలి



మహమ్మదాబాద్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు ప్రజలు సిద్ధం కావాలనాలని సీపీఎం నాయకుడు గోపాల్ అన్నారు. గురువారం జూలపల్లిలో ఆ గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. కార్యక్రమంలో శివ, అంజయ్య, నారాయణ, బాల్‌రెడ్డి, పాండు, సుధాకర్, రాజు పాల్గొన్నారు.

ఉత్తమ కవితకు ప్రశంసాపత్రం



కోయిల్‌కొండ: ప్రపంచ తపాల దినోత్సవం సందర్భంగా 'తపాలా సేవల ప్రాముఖ్యత' అనే అంశంపై తెలుగు వెలుగు జాతీయ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో అంతర్జాలంలో కవిసమ్మేళనం నిర్వహించారు. 'పోస్టుమాన్' శీర్షికతో అద్భుతంగా కవిత రాసిన సందర్భంగా మండల కేంద్రానికి చెందిన జోషి మదుసూదనశర్మకు కోయిల్ కొండ సబ్ పోస్టాఫీస్ అధికారి అమర్దీప్ ప్రశంసాపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

ఆహార అలవాట్లు మార్చుకోవాలి

- ప్రతి రోజు తప్పకుండా వాకింగ్ చేయాలి
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు: ఆహార అలవాట్లు, పౌష్టికాహారం లేకపోవడం వల్ల చిన్న వయస్సులో జబ్బులకు గురవుతున్నారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రపంచ అర్థరైటీస్ దినోత్సవం సందర్భంగా ఎస్‌వీఎస్ మెడికల్ కళాశాల, ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పద్మావతి కాలనీ కమాన్ దగ్గర ఏర్పాటు చేసి భారీ ర్యాలీని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎస్‌వీఎస్ ఎండీ డాక్టర్ కేజే రెడ్డి మాట్లాడారు. ప్రజల్లో అర్థరైటీస్‌పై అవగాహన పెంచాలని తెలిపారు.

చదువు ప్రాముఖ్యత తెలుసుకోవాలి..

మహబూబ్‌నగర్ రూరల్: స్వాతంత్ర్యం వచ్చినప్పటికి గిరిజనులు అన్నింట్లో చాలా వెనకబడి ఉండేవారని, వారు చదువును నమ్మి నేడు ఉన్నతమైన పదవులు పొందుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. దివిటిపల్లిలో బేడ బుడగ జంగం ఆధ్వర్యంలో నెలకొల్పిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.


దివిటిపల్లిలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ రూరల్ మండలానికి చెందిన 11 మంది, అర్బన్‌కు చెందిన 109మందికి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి, రాంరెడ్డి జోషి, జిల్లా అధ్యక్షుడు సిరిగిరి శ్రీను, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సిగ్నల్‌గడ్డ బ్రిడ్జిపై బోల్తాపడిన భారీ లారీ

జడ్చర్ల: జడ్చర్ల సిగ్నల్‌గడ్డ రైల్వే వంతెనపై గురువారం రాత్రి బెంగుళూరు నుంచి ఐరన్‌లోడ్‌తో వెళ్తున్న భారీ లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సిగ్నల్‌గడ్డ ప్రాంతంలో రెండేళ్లుగా 167వ నంబర్ జాతీయ రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జడ్చర్ల కొత్త బస్టాండ్ వైపు నుంచి సిగ్నల్ గడ్డ వైపు భారీ లోడ్‌తో వస్తున్న లారీ రైల్వే బ్రిడ్జిని దాటే క్రమంలో అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్‌లు సురక్షితంగా బయటపడ్డారు. రాకపోకలు నిలిచిపోయాయి. సీఐ ఆదిరెడ్డి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టారు. లారీని పక్కకు తొలగించేందుకు మూడు భారీ క్రేన్‌లు అవసరమని పోలీసులు పేర్కొన్నారు.


జడ్చర్ల సిగ్నలగడ్డ బ్రిడ్జి వద్ద బోల్తాపడిన భారీ లారీ

వృద్ధాప్యం శాపం కాదు

దేవరకద్ర: వృద్ధాప్యం శాపం కాదు, జీవితంలో ఒక భాగమని, శేష జీవితాన్ని ఉల్లాసంగా గడపాలని కోట్ల భగవంతరెడ్డి సేవా సమితి చైర్మన్ కోట్ల రాందేవ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గోపన్‌పల్లిలో వయో వృద్ధుల సమావేశంలో మాట్లాడారు. వృద్ధులు ఆరోగ్య పరంగా చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారికి కుటుంబం అండగా నిలబడాలన్నారు.

వీఐపీ సంస్థ ద్వారా ఆదుకుంటాం

వృద్ధులను వీఐపీ సంస్థ ద్వారా ఆదుకుంటామని ఆ సంస్థ డైరెక్టర్ నాగేంద్రస్వామి తెలిపారు. వారికి సంబంధించిన అన్ని రకాల సమస్యలను వీఐపీ సంస్థ పరిష్కరించడానికి కృషి చేస్తుందన్నారు. సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి, బుచ్చన్న, వల్లపురెడ్డి, మాజీ సర్పంచ్ కమ్మరి రామాచారి, కురుమన్న, కొండన్న, జనార్దన్‌రెడ్డి, రవి, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.


గోపన్‌పల్లిలో మాట్లాడుతున్న వీఐపీ సంస్థ డైరెక్టర్ నాగేంద్రశర్మ

పుట్టిన రోజు కానుకగా వృద్ధులకు పింఛన్లు

నవాబుపేట: మండల కేంద్రానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహచారి తన పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. తన సొంత ఖర్చులతో మండల కేంద్రంలోని 101 మంది వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు అందించి సరికొత్తగా పుట్టినరోజు నిర్వహించారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలోని ఏడో వార్డు పరిధిలోని పద్మావతి కాలనీలో హైమాస్ట్ లైట్లను గురువారం రాత్రి మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఉన్నారు.

క్లుప్తంగా

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



రాజాపూర్: అర్హులైన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నదని మండల సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాజాపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ ప్రొసిడింగ్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మశ్చందర్, ఎంపీఓ వెంకట్‌రాములు, నాయకులు నరహరి, విక్రంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రమేష్, నసీర్‌బేగ్ పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం



మిడ్జిల్: మండల కేంద్రంలో భానుప్రకాష్‌రెడ్డి స్మారకార్థం వాలీబాల్ పోటీలను గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్వాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలలో 18 టీమ్‌లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు బాలు తెలిపారు.. కార్యక్రమంలో గౌస్, సంపత్, బాలయ్య, జహంగీర్, మల్లికార్జున్‌రెడ్డి, ఉస్మాన్, రాంగౌడ్, నర్సింహులు గుప్త, శంకర్ పాల్గొన్నారు.

పంట సాగులో సూచనలు పాటించాలి



హన్వాడ: పంట సాగులో వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు రైతులు పాటించాలని మండల వ్యవసాయాధికారి నరేందర్ సూచించారు. గురువారం మండలంలోని సంగాయపల్లి, జూలపల్లి, నంచర్ల గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో సాగవుతున్న వేరుశనగ, వరి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో వీఏఓ ఫక్రుద్దీన్, బెంగ్యానాయక్, శ్రీను, నారాయణ పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడండి


గీతా కార్మికులకు కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల: మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాకు సంబంధించి అధికారులతో సమీక్షించారు. జడ్చర్ల పట్టణంలో గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. సమావేశంలో ఈఈ వెంకట్‌రెడ్డి, ఏఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

కిట్లు పంపిణీ

జడ్చర్ల ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు ఎమ్మెల్యే రక్షణ కిట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఇందిర, ఎస్ఐ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కొల్లూర్‌లో బోనాలు

నవాబుపేట: మండలంలోని కొల్లూర్‌లో గురువారం బోనాల కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గ్రామంలో వెలిసిన భవనమ్మ దేవాలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం సత్రోనిపల్లి మైసమ్మ బోనాలు, శకటోత్సవం నిర్వహిస్తారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ రఘు, మాజీ ఎంపీటీసీ తులసీరాంనాయక్, రాజు, నర్సింహచారి, కృష్ణగౌడ్, ఖాజా, వాసుయాదవ్, రఘుగౌడ్, సేవ్యా, లింబ్యా, రామకృష్ణ, చందు, బాలకిష్టయ్య పాల్గొన్నారు.


కొల్లూర్‌లో బోనాలు ఎత్తిన మహిళలు

రతన్ టాటాకు ఘన నివాళి


మహమ్మదాబాద్ కేంద్రంలో రతన్‌టాటాకు నివాళులర్పిస్తున్న దృశ్యం

మహమ్మదాబాద్: వ్యాపార దిగ్గజం రతన్ టాటా మృతి దేశ పారిశ్రామిక రంగానికి తీరని లోటని పలువురు అభిప్రాయ పడ్డారు. గురువారం మండల కేంద్రంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వ్యాపారాన్ని వ్యాపారంలాగా చూడకుండా సేవగా చూసే గొప్ప వ్యక్తి అని కొనియాడారు. టాటా సంపదనలో కొంత బాగాన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించేవారన్నారు. దేశంలో కరోన వచ్చిన రోజుల్లో దేశానికి 15 వందల కోట్ల రుపాయాలు ఇచ్చిన గొప్ప మానవతవాది అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతయ్య, పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాములు, గండీడ్ మాజీ ఎంపీపీ శాంతి, అక్బర్, రహీం, అనంతయ్య, దస్తయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, పెద్దరాజు, వేణుగౌడ్, పవన్, అప్సర్, రవి పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలకు దుస్తుల పంపిణీ


గాజులపేటలో ఉపాధి కూలీలకు దుస్తులు పంపిణీ చేసిన సంస్థ ప్రతినిధి వరదాసు

మహబూబ్‌నగర్ రూరల్: మండలంలోని గాజులపేటలో గూంజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలకు గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి వరదాసు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద వర్గాలను దృష్టిలో ఉంచుకుని సంస్థను స్థాపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ ప్రచార కార్యదర్శి కోస్గి సతీష్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతయ్య, నాగరాజు, సవారి సత్యనారాయణ, బి.రవికుమార్, బాలకృష్ణ పాల్గొన్నారు.